నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 30, మే 2024 పేజీలు: 04



## నాసిరకం పత్తి విత్తనాలు

# కొని రైతులు మోసపోవద్దు



- జిల్లాలో రైతులకు అవసరమైన నాణ్యమైన పత్తి విత్తానాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నాసిరకం విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. నాసిరకం విత్తనాలు అనగా విత్తనాల ప్యాకెట్ పై లేబుల్ లేకుండా, ప్యాకింగ్ చేయని విత్తనాలను నాసిరకం విత్తనాలు అంటారని వాటిని ఎవరు అమ్మిన రైతులు కొనవద్దని ఎవరైనా అమ్మినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నాసిరకం విత్తనాలను అరికట్టడానికి మిగతా 2లో..



వివరాలు 02లో..

## పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేనాటికి
# మౌలిక వసతులు కల్పించాలి



## ఓల్డ్ బోయిన్‌పల్లి బస్‌స్టాప్‌లో
## నిరుపయోగ టాయిలెట్లను
# తొలగించాలి

- బస్టాప్‌లో మహిళా ప్రయాణికులను లెక్కచేయకుండా మూత్ర విసర్జన చేస్తున్న ఆకతాయిలు
- సమీపంలో షాపులకు అవకాశం ఇస్తే మేలు
- అన్నపూర్ణ క్యాంటీన్‌ను ప్రారంభించాలి
- వృధాగా ఉన్న మూత్ర విసర్జన కంటైనర్‌ను తొలగించాలి
- పట్టించుకోని అధికారులు రాజకీయ నాయకులు
- మేడ్చల్ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండుల్ల జగదీష్ బాబు

వివరాలు 02లో..

## అచ్చంపేట జర్నలిస్టు కో-ఆపరేటివ్
# హౌసింగ్ సొసైటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు శ్రీనివాసులు





ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ మే 29:

అచ్చంపేట జర్నలిస్టుల కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులుగా బండారు శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్యమ్మ తెలిపారు. అచ్చంపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో బుధవారం జిల్లా కో- ఆపరేటివ్ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్యమ్మ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ముందుగా 11 మంది డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కాలూరి శ్రీనివాసులు, కోశాధికారిగా దుమార్ల భాస్కర్, ఉపాధ్యక్షులుగా బాణల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు కో-ఆపరేటివ్ మిగతా 2లో..

## అచ్చంపేట జర్నలిస్టు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి..)

జూనియర్ ఇన్ స్పెక్టర్స్ మహమ్మద్ కుతుబుద్దీన్, సబిత అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్యమ్మకు సహకరిం చారు. అచ్చంపేట జర్నలిస్టు కో-ఆపరే టివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నందుకు అధ్యక్షుడు బండా రు శ్రీనివాసులు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాసిరకం పత్తి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి..)



ఇప్పటికే డీలర్ షాప్ లను తనిఖీ చేయడానికి స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని పత్తి రైతులకు 10వేల నాణ్యమైన పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ప్రకటించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని తెలియజేశారు. ఒకే బ్రాండ్ విత్తనాలు బాగుంటాయని అపోహ పడవద్దని ఏ కంపెనీ విత్తనాలు తీసుకున్న లేబుల్ ఉన్న కంపెనీ విత్తనాలు అన్ని బాగుంటాయని తెలిపారు. పచ్చరొట్ట పైరు విత్తనాలు 240 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు ఎరువులు ఉన్నాయని రైతుకు అనవసరంగా ఎక్కువ మోతాదులో కొని పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో ప్రస్తుతం 19వేల టన్నుల యూరియా, 1226 టన్నుల డి. ఏ.పి, 254 టన్నుల పొటాష్, 335 టన్నులు సుపర్ ఫాస్పేట్, 5697 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న రూ.7,500 కోట్ల ఉపకార వేతనాలు విడుదల చేయాలి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్) మే 29:** పెండింగ్ లో ఉన్న రూ.7,500 కోట్ల ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి. సచివాలయంలో విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంని కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం జరిగింది.



## పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేనాటికి మౌలిక వసతులు కల్పించాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం పానగల్ మండల పరిధిలోని దావాజీ పల్లి, దొండాయి పల్లి, రాయిని పల్లి గ్రామాల్లో సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశిలిలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండ నాణ్యతతో కూడిన పనులు జరగాలని ఆదేశించారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేయాలని సూచించారు. దావాజీపల్లి గ్రామంలో అంగ న్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలిం చారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలిం చారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, ఎంపీడిఓ కోటేశ్వర్, ఎంపీఓ రఘురామ్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, ఏపీఓ కురుమయ్య, ఇంజనీరింగ్ అధికారుల్లీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఓల్డ్ బోయిన్‌పల్లి బస్‌స్టాప్‌లో నిరుపయోగ టాయిలెట్లను తొలగించాలి




**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ :** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలను తొలగించి, అక్కడ ఏదైనా షాపులను ఏర్పాటు చేస్తే, బస్ స్టాప్ కు వచ్చే ప్రయాణికులకు, వాహనదారులకు ఉపయోగంగా ఉంటుందని, స్థానిక నివాసి మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండుల్ల జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి, గుండుల్ల జగదీష్ బాబు మాట్లాడుతూ... బస్టాండ్ సమీపంలో ఉన్న మాడ్రన్ టాయిలెట్స్ నిరుపయోగంగా ఉండటంతో బయట చుట్టుపక్కల మూత్ర విసర్జన చేస్తూ, చెత్తచెదారం వేస్తూ, మహిళ ప్రయాణికులు ఉన్నారన్న జ్ఞానం లేకుండా, వారికి ఇబ్బంది కలిగే విధంగా మూత్ర విసర్జన చేస్తూ, ఆకతాయిలు నేత్రనందం పొందుతు న్నారు. మరి అదే విధంగా ఐదు రూపాయల అన్నపూర్ణ భోజననికి సంబంధించిన సెంటర్ కూడా నిరుపయోగంగా ఉందని, అలాగే బస్ స్టాప్ సమీపంలో మూత్ర విసర్జనకు చెందిన కంటైనర్ పెట్టి, అది కూడా ఉపయోగంలో లేకుండా ఉంది కాబట్టి ప్రజాధనాన్ని వృధా చేయకుండా, బస్ స్టాప్ సమీపంలో ఏదైనా షాపులను ఉపయోగిస్తే అందరికీ బాగుంటుందని ఆయన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ను, స్థానిక అధికారులను, రాజకీయ నాయకులను విజ్ఞప్తి చేశారు. ఓల్డ్ బోయిన్ పల్లి లాస్ట్ బస్ స్టాప్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ల్యాండ్ కాబట్టి, స్థానిక సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అక్కడ ఏవైనా షాపులను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గృహప్రవేశ కార్యక్రమంలో చిన్నన్న..




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పానగల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన స్వర్ణ, రాజేశ్వర్ రెడ్డి లు వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై దంపతులను ఆశీర్వదించారు. గృహప్రవేశ సందర్భంగా వారు చేపట్టిన సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఐ. సత్యా రెడ్డి, జగత్ పల్లి పెంటన్న యాదవ్, బి. శ్రీనివాసరెడ్డి, మన్యంకొండ యాదవ్, రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## నందమూరి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న మిర్యాలగూడ వాసి మూసా ఆలీ ఖాన్

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 29 :**

మిర్యాలగూడ వాసి నటులు, నిర్మాత, సామాజిక వేత్త శ్రీ మూసా ఆలీ ఖాన్‌కు నందమూరి స్వర్ణ నంది పురస్కారం దక్కింది. తెలుగు విశ్వ విద్యాలయం నాంపల్లి హైదరాబాద్ లో నిర్వహించిన నందమూరి స్వర్ణ నంది పురస్కారాలు కార్య క్రమంలో పూర్వ కేంద్ర మంత్రి వర్యులు డాక్టర్ శ్రీ యస్. వేణుగోపాలాచారి ఆం.ప్ర.ప్రభుత్వ పూర్వ చీఫ్ యం. యల్.సి. శ్రీ రుద్ర రాజు పద్మరాజు, శ్రీ శ్రీ శ్రీ జహీరాబాద్ మాతాజీ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం జరి గింది. ఈ కార్యక్రమాన్ని శిఖరం ఆర్ట్ థియేటర్స్ శ్రీ కృష్ణ గొల్ల ఘనంగా నిర్వహించారు. మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్వర్ణ నంది పురస్కారం అందుకోవడం గర్వంగా భావిస్తూ భవిష్యత్తులో నటుడుగా, నిర్మాత గా, సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందాలని నన్ను వెన్నంటి ప్రోత్స హిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు నాతోటి సినీ కళాకారులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## నివేదిత సాయన్న భారీ మెజారిటీతో గెలవాలని శ్రీశైలం మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

- జూన్ 4న కంటోన్మెంట్ గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

జూన్ 4న కంటోన్మెంట్ ఊప ఎన్నిక ఫలితాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న భారీ మెజార్టీతో గెలవాలని, శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని, శ్రీ మైసిగండి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశామని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా టి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ... నివేదిత సాయన్న భారీ మెజార్టీతో గెలవాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సాయన్న అభిమానులు వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 4న కంటోన్మెంట్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవులపల్లి శ్రీనివాస్, పనస సంతోష్, యుగంధర్, రాజేష్, సంతోష్ గౌడ్, శ్రావణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ బీసీ ఎమ్మెల్యేల పట్ల చిన్నచూపు తగదు

## అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే లు, మాజీ మంత్రులు ఒకే వర్గానికి జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించడం విడ్డూరకరంగా ఉందని వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు. వనపర్తి నియోజకవర్గానికి మాజీ శాసనసభ్యులుగా స్వర్గీయ ఎమ్మెల్యేలు అయ్యప్పతో పాటు డాక్టర్ బాలకృష్ణయ్య, జయరాములు బిసి వెనుకపడ్డ కులానికి చెందిన ముగ్గురు శాసనసభ్యులు ఈ నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేశారని అలాంటి బీసీ మాజీ శాసనసభ్యుల వర్ధంతి, జయంతి వేడుకలను ఎందుకు చేయడం లేదని సతీష్ యాదవ్ ప్రశ్నించారు. బిసి మాజీ శాసనసభ్యులు జయరాములు వర్ధంతి రోజు అఖిలపక్ష ఐక్యవేదిక స్వయాన ఆహ్వానం పంపించినప్పటికీ ఎందుకు ఆ కార్యక్రమానికి ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యేల పట్ల చిన్నచూపు చూస్తూ వారి జయంతి వర్ధంతి వేడుకలకు గైర్హాజర్ కావడం పట్ల యావత్ బీసీ సమాజం గాంఢ్రిస్తుందని అన్నారు. జయరాములు వర్ధంతి రోజు వనపర్తి లో జరిగిన బీసీ సదస్సు విజయవంతం కావడంతో జీర్ణించుకోలేకపోతున్న ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు ఈనెల 28న మంగళవారం రోజు జరిగిన వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యే సూరవరం ప్రతాపరెడ్డికి నివాళులు అర్పించిన తర్వాత ఒకరు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు జయరాములు వర్ధంతి చేసుకోవడం అనవసరమని ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు ఉందని అనడం చాలా విడ్డూరకరంగా ఉంది అని ఆయన ఆరోపించారు. ఇంకొకరు తమ అధ్యక్షుడు నివాళి అర్పించారని తెలిసి, ఎందుకు వెళ్లావు ఎవరు వేయమన్నారు పూల దండలు అని చేడా మడ ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అయితే ఐక్యవేదిక తరపున



ప్రతి ఒక్కరికి జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలు నిర్వహిస్తామని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. మేము వనపర్తి ఎమ్మెల్యేలను అందరిని సమానంగా చూస్తామని మాకు వర్గాలు బేధాలు ఉండవన్నారు. కానీ మాజీ ఎమ్మెల్యేల ను కనీసం గుర్తుంచుకోలేని మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. నిన్న మొన్న సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం మాత్రమే పెట్టి ఆయనకు ఒక్కరికి మాత్రమే వర్ధంతి వేడుకలు జయంతి వేడుకలు వేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు,ఆయన తో పాటు మిగతా కీర్తిశేషులు అయిన ఎమ్మెల్యేల విగ్రహాలు పెట్టి వారికి కూడా నివాళులు అర్పించడం మీ బాధ్యత కాదా..? మీరు గుర్తించని ఎమ్మెల్యేల బాధ్యత మేము తీసుకుని వారి విగ్రహాలు పెట్టాలని వారికి నివాళులర్పించాలని కొరితే అది తప్పా? అని ఆయన సూటిగా అడిగారు,నీతి నిజాయితీపరులైన బీసీ మాజీ ఎమ్మెల్యేలు స్వర్గీయ అయ్యప్ప , మరియు జయ రాములు , డాక్టర్ బాలకృష్ణయ్య . వనపర్తికి ఎంతో సేవ చేశారని ఆ విగ్రహాలు పెట్టాలని గత నాలుగు సంవత్సరాలుగా మేము పోరాడుతుంటే పార్టీలు అంటగట్టి వారిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహం ఒక్కరిదే పెట్టి మీ కుహనా బుద్ధిని ప్రదర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జయ రాములు పేరు మీద ఉన్న గెస్ట్ హౌస్ తీసివేసి మీయొక్క అహంకారాన్ని నిరూపించుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద ఎమ్మెల్యే, నిజాయితీగల ఎమ్మెల్యే, తాను తప్ప తన వారిని ఎవరిని రాజకీయంలోకి రాకుండా నిజాయితీ ప్రదర్శించుకున్న స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బీసీ నాయకుడు జయరాములు వర్ధంతి చేసుకోవడమే తప్పా? మీరు గుర్తించని, మీరు చేయలేని పనిని మేము అఖిలపక్షం తరపున నిర్వహిస్తే అక్కసు వెలబుచ్చుతారా? అని ఆయన తీవ్రంగా విమర్శించారు, లేదా బీసీలు ఏకమవుతున్నారని భయపడుతున్నారా? అన్నారు, వనపర్తికి సేవ చేస్తే మంచిదే కానీ వనపర్తి నాశనం చేస్తే మంచిది కాదు కదా? ప్రజలేమి పిచ్చోళ్ళు కారు అన్ని చూస్తున్నారు. అన్నిటికీ ఎప్పటికప్పుడు కర్రు కాల్చి వాత పెడుతున్న సంగతి గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు, ఎన్నికలలో బీసీలను వాడుకుని వారిపై పెత్తనం చేసే సహించేది లేదని హెచ్చరించారు, బీసీలను కించపరిస్తే మాత్రం ఊరుకునేదే లేదని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు అంతా అగ్రవర్ణాల ఉన్నారని, కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు ముందే కుల గణన చేసి దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, ఉమ్మడి జిల్లాలోని ఐదు జడ్పీ చైర్మన్లు ఇతర జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎక్కువ శాతం బీసీల కేటాయించాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ లకు ,అగ్రవర్ణాలలో కోమటి, రెడ్డి, బ్రాహ్మణ, కులస్తులకు కూడా వారి దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలి

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ, ప్రైవేటు లెక్చరర్ల వినతి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఇంటర్ వార్షిక పరీక్షల విధుల్లో పాల్గొన్న వారికి వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ, ప్రైవేటు లెక్చరర్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ సంఘం 475 జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి. కృష్ణయ్య, వెంకట్ రెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆన్లైన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. 2024 ఫిబ్రవరి లో ప్రాక్టికల్స్, థియరీ మార్చిలో ఇంటర్ పరీక్షలలో విధులు నిర్వహించిన అధ్యాపకులకు ఇంతవరకు రెమ్యూనరేషన్ చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా కళాశాలలో పనిచేసే స్వీపర్లు వాట ర్ బాయ్స్ అటెండర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి వెంట నే రెమ్యూనరేషన్ అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ నెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమ య్యాయని వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మూల్యాంకనం ప్రారంభం కానుండడంతో రెమ్యూనరేషన్ చెల్లించకపోతే మూల్యాంకన కేంద్రాల ముందు నిరసన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఇకనైనా ఇంటర్మీడియట్



అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.